1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN


సంపుటి : 3 సంచిక : 3 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 03 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు


VOLUME : 03 ISSUE : 3 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 03 January 2026 PAGES : 8 PRICE : 3/-

# ప్రాజెక్టులపై సీఎం దృష్టి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 02)

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెలలో సాగునీటి ప్రాజెక్టుల బాట పట్టబోతున్నారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులతో పాటు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులనూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. గడువులోగా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయడంపై సమీక్షిస్తారు. ఈ మేరకు సీఎంఓ నుంచి జలవనరులశాఖ ఉన్నతాధికారులకు గురువారం సమాచారం అందింది. ఈ జనవరి తొలివారంలోనే పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారు. 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనేది లక్ష్యం. గోదావరి పుష్కరాలు 2027 జూన్ చివరివారంలో మొదలవుతాయి. సరిగ్గా అప్పుడే ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. అప్పటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తే బాగుంటుందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు తొలివిడత నిధుల మంజూరుతో పాటు, అడ్వాన్సుగా నిధులిచ్చేందుకు అంగీకరించిన క్రమంలోనే కేంద్రం గడువు కూడా నిర్దేశించింది. ఇప్పటికే కాఫర్ డ్యాం పనులు ఓ కొలిక్కి వస్తున్నాయి. మరోవైపు గ్యాప్ 1 ప్రధాన డ్యాం పనులు ప్రారంభమయ్యాయి. ప్రధాన డ్యాం గ్యాప్ 2 పనులూ సాగుతున్నాయి. డయాఫ్రం వాల్‌పై ప్రధాన డ్యాం పనులు ప్రారంభించారు. వీటితోపాటు కుడి, ఎడమ కాలువలను అనుసంధానించే పనులూ వేగంగా జరుగుతున్నాయి. 2027 ఖరీఫ్ నాటికి పోలవరం ప్రాజెక్టు నుంచి నీటి విడుదలకు ఉన్న అవకాశాలు, నిర్మాణ పురోగతిపైనా ముఖ్యమంత్రి దృష్టి సారించనున్నారు. పోలవరం ఎడమ కాలువ పనులు జనవరి నెలాఖరుకు పూర్తి చేయాలనేది లక్ష్యం. ఇప్పటికే పనులు వేగంగా జరుగుతు న్నాయి. పోలవరం వద్ద చేపట్టే పర్యాటక ప్రాజెక్టులపైనా సీఎం సమీక్షిస్తారు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఈ ఏడాది -మిగతా 2లో





## ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్‌డీవో నిర్ణయాత్మక పాత్ర: రాజ్‌నాథ్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 02)

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తయారుచేసిన ఆయుధ వ్యవస్థలు ఆపరేషన్ సిందూర్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించాయని.. దేశ రక్షణ పట్ల సంస్థ నిబద్ధతకు, సాంకేతిక సత్తాకు అవి నిదర్శనంగా నిలిచాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. రానున్న దశాబ్దంలో కీలక సంస్థలకు సుదర్శన చక్ర పేరిట గగనతల రక్షణ ఛత్రాన్ని ఏర్పాటుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరుడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రకటించారు. సుదర్శన చక్ర సృష్టిలో డీఆర్‌డీవో కీలక పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్ తెలిపారు. డీఆర్‌డీవో 68వ వార్షికోత్సవ సందర్భంగా గురువారం ఆయన దిల్లీలో సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. డీఆర్‌డీవో మన సాయుధ బలగాలకు అత్యాధునిక ఆయుధాలు సమకూరుస్తూ స్వదేశీ రక్షణ పాటవాన్ని ఇనుమడింపజేస్తోందని కొనియాడారు. ప్రైవేటు రంగ పరిశ్రమలు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలతో కలసి డీఆర్‌డీవో పకడ్బందీ స్వదేశీ రక్షణోత్పత్తి వ్యవస్థను నిర్మించిందని వివరించారు. డీప్ టెక్, మలితరం సాంకేతికతలలో దూసుకుపోవడానికి సమాయత్తమైందని తెలిపారు.

రూ.1.82 లక్షల కోట్ల మూలధన కాంట్రాక్టులపై రక్షణ శాఖ సంతకాలు సాయుధ బలగాల ఆధునికీకరణ కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇప్పటివరకూ రక్షణ మంత్రిత్వ శాఖ రూ.1.82 లక్షల కోట్ల విలువైన మూలధన కాంట్రాక్టులపై సంతకాలు చేసిందని కేంద్ర ప్రభుత్వం గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. 2025 జనవరి నుంచి -మిగతా 2లో

## ఆర్వోబీకి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదనడం సరికాదు: కేంద్రమంత్రి పెమ్మసాని



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 02)

నగరంలోని శంకర్ విలాస్ సమీపంలో నిర్మిస్తోన్న ఆర్వోబీని 2027 జులై నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆర్వోబీ పనుల్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనుకున్న లక్ష్యం మేరకు వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని, నిర్దేశిత తేది లోపు పూర్తి కాకపోతే అప్పుడు నిలదీయాలని ప్రజలకు సూచించారు. అరండల్ పేటలోని దుకాణాల వారు -మిగతా 2లో

## నంద్యాలలో వైసీపీకి షాక్.. టీడీపీ తీర్థం పుచ్చుకున్న కీలక నేత



### టీడీపీలో చేరిన పీవీ ప్రదీప్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 02)

నంద్యాల జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా పనిచేసిన పీవీ ప్రదీప్ రెడ్డి ఇవాళ టీడీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న ఆయన పార్టీ మారడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. -మిగతా 2లో

## పల్లెపండగ 2.0లో అభివృద్ధి పనులకు రూ. 6,700 కోట్లు



### గ్రామాల్లో 8వేల కిలోమీటర్ల రహదారులు
### 25వేల మినీ గోకులాలు, 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు
### రూ.1,005 కోట్లతో గిరిజన గ్రామాలకు రహదారులు
### ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 02)

ఈనాడు, అమరావతి: పల్లెపండగ 1.0 ద్వారా గ్రామాల్లో 4,300 కిలోమీటర్ల రహదారుల పనులు పూర్తిచేశామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 22,500 మినీ గోకులాలు, 15 వేలకు పైగా నీటితొట్టెలు, లక్షకు పైగా నీటికుంటల పనులు చేపట్టామని ఆయన వివరించారు. పల్లెపండగ 2.0లో రూ.6,700 -మిగతా 2లో

## 26 ఏళ్లలో మొదటిసారి ట్రూడౌన్ చేశాం




## నిషేధిత 22ఎ జాబితా నుంచి 5 రకాల భూములకు విముక్తి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 02)

నిషేధిత 22ఎ జాబితా నుంచి 5 రకాల భూములకు విముక్తి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 8 రకాల పత్రాల్లో ఏదో ఒకటి ఉన్నా వాటిని పరిశీలించి జాబితా నుంచి తొలగించాలని, మరిన్ని పత్రాల కోసం భూ యజమానులను తిప్పించుకోవద్దని స్పష్టం చేసింది. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కొత్త సంవత్సరం సందర్భంగా గురువారం సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. అనంతరం సచివాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

'ప్రైవేటు భూములేవీ నిషేధిత జాబితాలో ఉండటానికి వీల్లేదు. చుక్కల భూములు, రీసర్వే తర్వాత నిషేధ జాబితాలో చేర్చిన సర్వీసు ఈనాం తదితర మరో 4 రకాల భూములపై త్వరలో జరిగే మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి, తొలగిస్తాం. ఫ్రీ హోల్డ్ భూములపై ఫిబ్రవరిలో నిర్ణయం తీసుకుంటాం. తప్పుడు రిజిస్ట్రేషన్లు రద్దు చేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగిస్తున్నాం. వాటికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకునే అధికారమూ కలెక్టర్లకే ఇస్తున్నాం. శుక్రవారం(జనవరి 2) నుంచి పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించనున్నాం. చిన్న తప్పులు ఉంటే సరిచేసి ఇంటి వద్దే ఇస్తాం. డబుల్ రిజిస్ట్రేషన్లు చేసిన వారిని శిక్షించేలా చట్టాలు చేస్తున్నాం. రెవెన్యూ క్లినిక్‌లు సత్ఫలితాలిస్తున్నాయి' అని మంత్రి వివరించారు. -మిగతా 2లో

## 'బాబు పాలన కేసీఆర్‌కు నచ్చితే ఎంత.. నచ్చకపోతే ఎంత'

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 02)



'రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధగా ఉంది. చంద్రబాబును స్టేట్స్‌మన్ అని ప్రపంచమంతా కీర్తిస్తోంది. ఆయన పరిపాలన కేసీఆర్‌కు నచ్చితే ఎంత.. నచ్చకపోతే ఎంత' అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. గురువారం నెల్లూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సూపర్ సిక్స్‌తో సుపరిపాలన అందించి సూపర్‌హిట్ కొట్టామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై మాటలకే పరిమితమైన గత ప్రభుత్వానికి భిన్నంగా.. కూటమి ప్రభుత్వం చట్టం చేసిందని గుర్తుచేశారు. ఆగమశాస్త్ర నియమాల మేరకు ఆలయాల్లో పూజలు జరుగుతున్నాయని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపచారాలను సరిచేశామని చెప్పారు. దేవాదాయశాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని, వేద విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని, ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం స్పష్టం చేశారు.

## హద్దు మీరితే జోక్యం చేసుకుంటాం.. ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 02)

ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌లో నిరసనకారులపై అక్కడి భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిపై కాల్పులు జరిపితే తాము జోక్యం చేసుకుంటామన్నారు. వారిని రక్షించుకుంటామని, ప్రతిస్పందనకూ పూర్తి సంసిద్ధతతో ఉన్నామంటూ ఇరాన్‌ను హెచ్చరించారు.ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సీనియర్ సలహాదారుడు అలీ లారిజాని తిప్పికొట్టారు. ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం చేసుకుంటే ఆ ప్రాంతమంతా ఘర్షణలకు దారి తీస్తుందన్నారు. తమ జాతీయ భద్రత 'రెడ్ లైన్' వంటిదని, దీన్ని పరీక్షించాలనుకోవడం సాహసమే అవుతుందన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్






**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 2)**

రాష్ట్ర సచివాలయంలోని సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ, ప్రజా సానుకూల అవగాహన, రైల్వే లెవెల్ క్రాసింగ్స్, ఎ రువులు తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న సమీక్ష సమావేశానికి బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావు, ఏడి ల్యాండ్, సర్వే అల్తాఫ్, సివిల్ సప్లైస్ డిఎం శ్రీలక్ష్మి, ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, డియల్‌డిఓ విజయలక్ష్మి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభ నిర్వహించి రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

### ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ చేతుల మీదుగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ









**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 2)**

చీమకుర్తి మండల పరిధిలో రీసర్వే పూర్తయిన గ్రామాలకు వచ్చియున్న పట్టాదారు పాసు పుస్తకాలను శుక్రవారం ఉదయం పంపిణీ చేశారు. మండల పరిధిలోని గాడిపర్తివారిపాలెం గ్రామ సచివాలయం నందు గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంతనూతలపాడు ఎమ్మెల్యే బి యన్ విజయ్ కుమార్ విచ్చేశారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ చేతుల మీదుగా రాజముద్ర కలిగిన క్యూ ఆర్ కోడ్ సహిత నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య, మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మండల సర్వేయర్ హెరాల్డ్ మోజేష్, ఆర్ఐ మౌనిక శ్రీలక్ష్మి, గ్రామ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ప్రాజెక్టులపై సీఎం దృష్టి

నీటి విధానానికి ముసాయిదా విడుదల చేయనున్నారు. జలాశయాల్లో నీటి నిల్వలు 80%కు మించి అందుబాటులో ఉండటంతో అన్ని ప్రాంతాల్లో చెరువులు నింపేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. నీళ్లు అందుబాటులో ఉన్నందున ఖరీఫ్ సాగు ముందుగా ప్రారంభించాలనేది ప్రణాళిక. భూగర్భజలాలు పెంచే ప్రణాళికలనూ గ్రామాలవారీగా అమలు చేస్తున్నారు. ప్రభుత్వ నీటివిధానంపై ముసాయిదా విడుదల చేస్తారు. పారిశ్రామిక, తాగు, సాగునీటి విడుదలకు ప్రణాళిక వెలువరిస్తారు.

**వెలిగొండకు జనవరి 7 లేదా 9న**

వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 7 లేదా 9న సీఎం సందర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది జులై నాటికి వెలిగొండ ప్రాజెక్టు నుంచి నల్లమలసాగర్‌కు నీళ్లు మళ్లించి తొలిదశలో 1,19,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నారు. రెండు టన్నెళ్లలో బెంచింగ్ లైనింగ్ పనులు పూర్తిచేసేలా అడుగులు పడుతున్నాయి. ఇలా నీళ్లు ఇవ్వాలంటే హెడ్ రెగ్యులేటర్ల రిటైనింగ్ వాల్, వింగ్స్, రిటర్న్‌ల నిర్మాణం పూర్తిచేయాలి. తొలి టన్నెల్‌లో 15 మీటర్ల మేర లైనింగ్, రెండో టన్నెల్‌లో 361 మీటర్ల మేర బెంచింగ్ తవ్వకంతో పాటు 3,686 మీటర్ల మేర లైనింగ్ చేయాలి. ఫీడర్ కాలువలో పెండింగ్ పనులనూ కొలిక్కి తేవాలి. ఇక్కడ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులూ ప్రారంభమయ్యాయి. తీగలేరు కాలువకు హెడ్ రెగ్యులేటర్ల నిర్మాణమూ సాగుతోంది. పునరావాసం కూడా పూర్తిచేయాలి. నల్లమలసాగర్‌లో ఉన్న గ్రామాలను ఖాళీచేయించాలి. ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నా రూ.500 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సీఎం ఈ పనులు పరిశీలించి, మార్గదర్శనం చేస్తారు.

**ఉత్తరాంధ్రకు 17న**

ఈ నెల 17న ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు దృష్టిసారిస్తారు. ఆయన ఏ ప్రాజెక్టును సందర్శిస్తారో ఇంకా ఖరారు కావాలి. ఈ జిల్లాల్లో రూ.2,087 కోట్లు ఖర్చుచేస్తే 9 ప్రాజెక్టులు పూర్తవుతాయని జలవనరులశాఖ ప్రణాళిక రూపొందించింది. కొత్త ఆయకట్టు 1.24 లక్షల ఎకరాలు సాగులోకి రావడంతో పాటు 2.48 లక్షల ఎకరాల స్థిరీకరణకు ఉపకరిస్తుంది. నేరడి బ్యారేజి నిర్మాణం చేపట్టాలనే భావనతో రాష్ట్రప్రభుత్వం ఉంది. ఇందుకు వీలుగా వంశధార ట్రైబ్యునల్ తుది నోటిఫికేషన్ వెలువరించాలని పట్టుబడుతోంది.

# ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్‌డీవో నిర్ణయాత్మక పాత్ర: రాజ్‌నాథ్

డిసెంబరు చివరి వరకూ రూ.3.84 లక్షల కోట్ల విలువైన క్యాపిటల్ అక్విజిషన్ ప్రతిపాదనలకు రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపిందని కూడా పేర్కొంది. రక్షణ రంగంలో దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా సాయుధ దళాల పోరాట సన్నద్ధతను హెచ్చించేందుకు ఇవి దోహదపతాయని వివరించింది.

# పల్లెపండగ 2.0లో అభివృద్ధి పనులకు రూ. 6,700 కోట్లు

కోట్లతో 53,382 అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. 8వేల కిలోమీటర్ల మేర రోడ్లు, మరో 25వేల మినీ గోకులాలు, 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సాస్కీ పథకం ద్వారా కేంద్రప్రభుత్వం రూ.2వేల కోట్ల నిధులు సమకూర్చిందని గురువారం ఒక ప్రకటనలో ఆయన వివరించారు. "పీఎం జన్‌మన్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో పాటు రాష్ట్రప్రభుత్వ సహకారంతో 635 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. అడవితల్లి బాటతో కొండలపై ఉన్న గిరిజన గ్రామాలకు రోడ్లు వచ్చాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో రూ.7,910 కోట్లతో ఐదు ప్రాజెక్టుల పనులు చేపట్టాం. 2027 నాటికి వీటిని పూర్తిచేయాలన్నది లక్ష్యం. వచ్చే 30 ఏళ్లలో 1.20 కోట్ల మందికి దాహార్తి తీర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జలజీవన్ మిషన్‌కు పొట్టి శ్రీరాములు పేరిట అమరజీవి జలధారగా నామకరణం చేశాం' అని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

**ఎకో, టెంపుల్ పర్యాటకం అభివృద్ధికి చర్యలు**

'ఏడు జిల్లాల్లో ఉన్న 28 స్వచ్ఛరథాల సంఖ్యను మరింత పెంచనున్నాం. వీటిద్వారా ఇప్పటివరకు 2 లక్షల కిలోలకు పైగా పొడివ్యర్థాలు సేకరించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీలకు స్వయం ప్రతిపత్తితో పాటు పదివేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. 77 డీడీవో కార్యాలయాలు ప్రారంభించాం. రికార్డుస్థాయిలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇప్పించి దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలిచాం. గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యాటక, దేవాదాయశాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా తితిదే సహకారంతో రూ.35.19 కోట్లతో దీక్షవిరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలకు ఈ నెల 3న శంకుస్థాపన చేయనున్నాం' అని పవన్‌కల్యాణ్ వివరించారు.

**2047 నాటికి 50 శాతానికి గ్రీన్ కవర్**

'చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఏనుగుల బెడదను అరికట్టేందుకు తీసుకొచ్చిన కుంకీ ఏనుగులకు రాష్ట్ర పరిస్థితులకు తగిన విధంగా శిక్షణ ఇప్పించడంతో పాటు కృత్రిమమేధతో ఆధునిక సాంకేతిక వ్యవస్థను అటవీశాఖకు పరిచయం చేశాం. వన మహోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. తీరప్రాంత సంరక్షణకు 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ'కి శ్రీకారం చుట్టాం. 33%గా ఉన్న గ్రీన్‌కవర్‌ని 2047 నాటికి 50%కి పెంచాలని లక్ష్యంగా నిర్ణయించాం. ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిపోయిన ఎర్రచందనాన్ని వెనక్కి తెస్తాం. మానవ, వన్యప్రాణి సంఘర్షణను నిలువరించడం, గాయపడిన అటవీ జంతువుల సంరక్షణ, చికిత్స లక్ష్యంగా హనుమాన్ ఫౌండేషన్ ప్రారంభించాం. అటవీ అమరవీరుల కుటుంబాల సంక్షేమనిధికి రూ.5కోట్లు ప్రభుత్వం జమచేసింది. అటవీ సిబ్బందిపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం' అని ఉప ముఖ్యమంత్రి వివరించారు.

# ఆర్వోబీకి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదనడం సరికాదు: కేంద్రమంత్రి పెమ్మసాని

మరో రెండు నెలలు వ్యాపారాలు నిర్వహించుకునే అవకాశం ఇస్తూ.. ఇప్పుడు జీజీహెచ్ వైపు పనులు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్వోబీకి నిధులు ఇవ్వలేదన్న ఆరోపణల్ని ఖండించారు. రైల్వేట్రాక్‌పై ఉన్న పాత వంతెన తొలగింపు పనులు రెండు వారాల్లో ప్రారంభిస్తామని చెప్పారు. ఆర్వోబీ విషయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే గల్లా మాధవి మండిపడ్డారు. అఖిలపక్షం నిర్వహించాలన్న అంబటి డిమాండ్‌పై స్పందిస్తూ వైకాపాకి 11 సీట్లు ఎందుకు వచ్చాయో అఖిలపక్షం నిర్వహిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ఎన్నో అడ్డంకులు ఉన్నా వంతెన పనులు వేగంగా జరుగుతున్నాయని, వైకాపా నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు.

# నంద్యాలలో వైసీపీకి షాక్.. టీడీపీ తీర్థం పుచ్చుకున్న కీలక నేత

నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ సమక్షంలో ప్రదీప్ రెడ్డి పసుపు కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు ఆయనకు సాదర స్వాగతం పలికారు. గతంలో వైసీపీ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా సమర్థవంతంగా నడిపించిన ప్రదీప్ రెడ్డి, ప్రభుత్వ పథకాల ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. అలాంటి వ్యక్తి టీడీపీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య విలువలకు టీడీపీ కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలపై ఆ పార్టీ చేస్తున్న పోరాటం తనను ఆకర్షించిందని తెలిపారు. నంద్యాల అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని టీడీపీ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. పార్టీ అధిష్ఠానం ఏ బాధ్యత అప్పగించినా చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

ఈ చేరికతో నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ మరింత బలపడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రదీప్ రెడ్డి చేరికతో వైసీపీలోని మరికొందరు అసంతృప్త నేతలు టీడీపీ వైపు చూసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# 26 ఏళ్లలో మొదటిసారి ట్రూడౌన్ చేశాం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 02)**

రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఏపీఈఆర్‌సీ) ఏర్పాటు చేసిన తర్వాత 26 ఏళ్లలో మొదటిసారి విద్యుత్ ఛార్జీలను ట్రూడౌన్ చేసి కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పుడు నాలుగో నియంత్రిత కాలానికి (2019-20 నుంచి 2023-24 మధ్య) సంబంధించి రూ.3,398 కోట్ల ట్రూఅప్ భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. 'విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించి.. ఆ మేరకు ఛార్జీలు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో రూ.32,166 కోట్ల విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం వేసింది. జగన్ ప్రభుత్వం చేసిన పాపాలు ఇప్పటికీ విద్యుత్ శాఖను వెంటాడుతున్నాయి' అని మంత్రి వివరించారు.


# నిషేధిత 22ఎ జాబితా నుంచి 5 రకాల భూములకు విముక్తి

**సంక్రాంతికి శెట్టిపల్లె పేదలకు పట్టాలు**

'తిరుపతి జిల్లా శెట్టిపల్లెలో దశాబ్దాలుగా ఉన్న అన్‌సెటిల్డ్ ఎస్టేట్ భూ సమస్యకు పరిష్కారం చూపడం ద్వారా 2,111 పేద కుటుంబాలకు న్యాయం చేయనున్నాం. సంక్రాంతికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా పట్టాలు అందజేస్తాం. భూముల అక్రమాల్లో భాగస్వాములైన వైకాపా నేతలంతా ఈ ఏడాది జైలుకు వెళ్లడం ఖాయం. అందుకే ఈ ఏడాది భూనామ సంవత్సరం అవుతుంది' అని అన్నారు.

# నేడు వేమారెడ్డి అన్నసత్రం కమిటి ఎన్నిక

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 2)**

రాచర్ల మండలం జె పుల్లలచెరువు పై భాగాన ఉన్న అందాలొలికే నల్లమల అటవీ ప్రాంతంలో మహా పుణ్యక్షేత్రమైన స్వయంభుగా వెలసివున్న శ్రీ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి, లక్ష్మీ దేవమ్మ అమ్మవారి దగ్గర ఎన్నో ఏండ్లుగా నిర్వహిస్తున్న యోగి వేమారెడ్డి అన్నసత్రం కమిటి శనివారం ఉదయం 11 గంటలకు ఎన్నిక జరుగుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమాన్ని పగిడి సుధాకర్ రెడ్డి పగిడి రంగస్వామి రెడ్డి ఎన్నో కష్టనష్టాలకు ఒనర్చి నిర్వహించేవారు. అయితే పెద్ద సమూహంగా ఏర్పడి దినదినాభివ ృద్ధిగా మెరుగుపడాలనే సంకల్పముతో అన్ని ప్రాంతాలు జిల్లాలు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడానికి అందించడానికి కమిటి చాలా అవసరమని ఈ కార్యక్రమాన్ని నిర?యించామన్నారు. అందరూ ఆహ్వానితులే చుట్టుపక్కల గ్రామాల వారు చుట్టుపక్కల తాలూకా వారు వేర్వేరు జిల్లాలు రాష్ట్రాలలో ఉండే రంగస్వామి భక్తులందరూ కమిటీలో పాల్గొని సేవా కార్యక్రమంలో ముందుండడానికి మీ వంతు సమయం కేటాయించాలనే ప్రేరణతో మీ అందరినీ పేరుపేరునా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని బి యస్ నారాయణరెడ్డి, పి సుధాకర్ రెడ్డి తెలిపారు.



# బాల్య వివాహాలు నేరం పిల్లల భవిష్యత్తును కాపాడుదాం

### మండల అభివృద్ధి అధికారి ఎం శ్రీదేవి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)**

18 సంవత్సరాల లోపు బాలికలు, 21 సంవత్సరాల బాలురకు వివాహం చేయటం చట్టవిరుద్ధం అట్ల వివాహం చేసిన తల్లిదండ్రులు, బంధువులు దోషులుగా తెలిస్తే రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు విధించవచ్చు లేదా కొన్ని సందర్భాల్లో రెండు విధించబడుతున్నాయని ముండ్లమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీదేవి తెలియజేశారు. "బాల్య వివాహం చట్టరీత్యా నేరం" వాల్ పోస్టర్ల లను స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విడుదల కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వలన పిల్లల విద్య,ఆరోగ్యం, మానసిక అభివ ృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వెలుగు మండల సమైక్య ఏపిఎం ఎం హనుమంతరావు మాట్లాడుతూ బాల్య వివాహల నిషేధ చట్టం2006 ప్రకారం బాల్య వివాహాలకు పాల్పడిన తల్లిదండ్రులు, సంరక్షకులు, మధ్యవర్తులు, పూజారులపై కఠిన చర్యలు, ఈ చట్టం ద్వారా ఉన్నాయని. బాధిత పిల్లలకు చట్టపరమైన రక్షణ తో పాటు ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా బాల్య వివాహాలు చేస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్, చైల్డ్ లైన్, 1098 లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి బాల్య వివాహాలను నిర్వహించడంలో ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించి పిల్లల పరిరక్షించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి టి శాంతి ప్రియ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని పిల్లల హక్కులను హరించకూడదని ఆమె అన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

# ప్రకాశం



## 7న వెలిగొండ ప్రాజెక్ట్‌కు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 2)

మార్కాపురం జిల్లా దోర్నాల మండలం కొత్తూరు వద్ద నిర్మాణంలో ఉన్న వెలిగొండ ప్రాజెక్ట్ పరిశీనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 7వతేదీ బుధవారం రానున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసిన నేపథ్యంలో భారీ బహిరంగ సభ కూడా ఉన్నట్లు సమాచారం.

# పత్రికా ముసుగులో అవినీతి

### ఐసిడిఎస్‌లో ఆ విలేఖరి అంటే హడల్
### ఆ విలేఖరి భార్య అంగన్‌వాడీ కార్యకర్త
### ఆ సెంటర్‌కు పోవాలంటే అధికారులకూ భయమే
### సాధారణ కార్యకర్తలను బెదిరిస్తున్న అధికారులు
### ఇదీ కనిగిరి ఐసిడిఎస్ లో పరిస్థితి




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 2)

నిజాలను నిర్భయంగా వెలికి తీసి ప్రజల పక్షాన పోరాడాల్సిన ఓ విలేఖరి తన కుటుంబ స్వార్థం కోసం పత్రికను అడ్డుపెట్టుకుని కనిగిరిలో అడ్డదారులు తొక్కుతున్నారు. వారి కుటుంబ సభ్యులు ఏ అవినీతికి పాల్పడినా అధికారులు నోరుమెదపడానికి లేదు. కానీ ఈ విలేఖరి అధికారంలో ఉన్న వారికి చాపలెత్తుతూ అందినకాడికి దండుకుంటున్నాడనే చర్చ జరుగుతోంది. ఆఖరుకు అంగన్‌వాడీ పసిపిల్లల నోరు కొడుతూ ఎవరేమనుకుంటే మాకేంటి, అధికారులు మా జోలికి రారు కదా అన్న ధీమాతో ఉన్నారు.

వివరాల్లోకి వెళితే కనిగిరిలో ఓ పత్రికా విలేఖరిగా పని చేస్తున్న ప్రసాద్‌రావు భార్య కనిగిరి పట్టణంలోని 9వ వార్డు అంగన్‌వాడీ కార్యకర్త. ఈమె మొక్కుబడిగా విధులకు వెళుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఆ ఆరోపణల పై స్పందించిన వెలుగు పత్రిక ప్రతినిధి ఇటీవల ఆ సెంటర్ నిర్వహణ పై సమాచారం తెలుసుకునేందుకు వెళ్ళారు. అంగన్‌వాడీ కేంద్రం సమయపాలనలో నే తాళం వేసి ఉంది. ఈ విషయాన్ని ఫొటోల ద్వారా సామాజిక మాధ్యమాల్లో పెట్టడం జరిగింది. దాంతో ఆగ్రహించిన ఆ విలేఖరి అతని భార్య సెంటర్‌లో పని చేసే అంగన్‌వాడీ హెల్పర్ ద్వారా పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసు నమోదు చేయించడం గమనార్హం. 9వ వార్డు పాఠశాల రేకుల షెడ్‌లో నిర్వహిస్తున్నారు. కానీ ఆ రేకుల షెడ్డుకు రూ.6 వేల దాకా అద్దె అంగన్‌వాడీ కార్యకర్త ప్రభుత్వం నుంచి పొందడం గమనార్హం. అభం, శుభం తెలయని అంగన్‌వాడీ చిన్నారులు రేకుల గదిలో వేసవిలో మాడుతున్నా ఐసిడిఎస్ అధికారులు చేతగాని వారిగా చేతులెత్తేయడం విశేషం. రూ.6 వేలకు ఆ ప్రాంతంలో మంచి పక్కా భవనం కూడా దొరుకుతుంది. కానీ ఐసిడిఎస్ అధికారులు, విలేఖరి భార్య చేతులు కలిపి రేకుల షెడ్డులో చిన్నారులను ఉంచడం సిగ్గుచేటని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. కనిగిరి ఐసిడిఎస్ అధికారులు మాత్రం ఒక్కో కార్యకర్త నుండి నెలకు రూ.300 వసూలు చేస్తూ తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు సాధారణ కార్యకర్తల పై చిందులేయడం, మెమోలు ఇచ్చి మరింత దండుకోవడం వారికే చెల్లుతుంది.

**గతంలో కూడా.....** గతంలో ఈ విలేఖరి భార్య 100 శాతం హాజరు వేసింది. అప్పట్లో అధికారులు 9వ వార్డులో బోగస్ రోల్ నడుస్తుందని గుర్తించి నెల్లూరు జిల్లా వెంకటాచలం సిడిపిఓను విచారణకు పంపారు. అయితే ఐసిడిఎస్ అధికారులు 9వ వార్డు అంగన్‌వాడీ కేంద్రానికి బదులు భర్త లేని 9వ వార్డు బిసి కాలనీకి విచారణ అధికారిని తీసుకెళ్ళి ఐసిడిఎస్ అధికారులు నిస్సిగ్గుగా వ్యవహరించారు. అయితే విచారణాధికారి సెంటర్ కోడ్‌ను గుర్తించి ఐసిడిఎస్ అధికారులను ప్రశ్నించడంతో తేలుకుట్టిన దొంగల్లా వ్యవహరించి విచారణ అధికారిణి తో చీవాట్లు తిన్నారు. అప్పట్లో ఆ విషయం ఓ పత్రికలో వచ్చినా ఐసిడిఎస్ అధికారుల్లో ఇంకా మార్పు రాకపోవడం శోచనీయం. ఐసిడిఎస్ కార్యాలయంలో పని చేస్తున్న ఓ సీనియర్ సహాయకుడు అవినీతి అక్రమాలకు మార్గాలు చూపుతూ అతను కూడా అందినకాడికి దండుకుంటున్నాడనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కనిగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టులో జరుగుతున్న అవినీతి పై ఆ శాఖకు సంబంధం లేని జిల్లా స్థాయి ప్రత్యేక అధికారితో విచారణ జరపాలని కనిగిరి ప్రాంత ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ విషయమై సిడిపిఓ సరోజిని ని వివరణకోరేందుకు ప్రయత్నించగా ఆమె డిపార్ట్‌మెంట్ ఫోన్ పని చేయకపోవడం గమనార్హం. అక్రమ కేసు విషయమై సూపర్‌వైజర్ కె సుమతిని వెలుగు ప్రతినిధి ప్రశ్నించగా ఆ విషయం తనకు తెలియదని, సిడిపిఓను అడగాలని సూచించారు.

# రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

### రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 2)

రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం చౌట గోగులపల్లి గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు రైతులకు కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో భూహక్కులకు సంబంధించి 21 లక్షల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుందని అన్నారు. రాష్ట్రంలో రీ సర్వే పూర్తి చేసిన గ్రామాలలో కొత్తగా రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. భూమి హక్కులకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకం రైతులకు హక్కుగా ప్రభుత్వం కల్పించింద న్నారు. గత ప్రభుత్వంలో పాలకులు పాసు పుస్తకాలపై వ్యక్తిగత ఫోటోలను ముద్రించి రైతులకు పంపిణీ చేయడంజరిగింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన (తరువాయి 4లో...)

# రాజముద్రతో 21 లక్షల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు



### హక్కుదారులు లేకుండా జగన్ ఫొటోలు వేసుకున్నాడు
### జగన్ తుగ్లక్ చర్యలతో వ్యవస్థల్ని నాశనం చేశాడు
### రీ సర్వే పూర్తయిన అందరికీ కొత్త పట్టదారు పాస్ పుస్తకాలు
### పీ4తో సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయి
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 2)

రాజముద్రతో 21 లక్షల మందికి నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని జే పంగలూరు మండలం, తూర్పు తక్కెళ్లపాడులో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ముందుగా రూ.20 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును మంత్రి ప్రారంభించారు. అనంతరం ముప్పవరం క్యాంప్ (తరువాయి 4లో...)






## జిల్లా టాస్క్ పోర్స్ టీం సందర్శన



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 2)

గర్భాధారణ సమయంలో సరైన సంరక్షణ, పోషకాహారం తల్లికి, శిశువుకు చాలా ముఖ్యం అని ఎన్ లక్ష్మణ్, ఎం మల్లికార్జున అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నగంజాం ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోత్తపాలెం, చిన్నగంజాం సబ్–సెంటర్ నందు బాపట్ల జిల్లా టాస్క్ పోర్స్ టీం సందర్శించి గర్భిణులు,బాలింతలు మరియు ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు వైద్య సేవలు అందుబాటు గూర్చి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పది మంది గర్భిణులను పరిశీలించి తల్లి, బిడ్డ ఆరోగ్యానికి అవసరమైన వైద్య పరీక్షలు, సరైన పోషకాహారం, తగినంత విశ్రాంతి, సురక్షితమైన వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి అవగాహన కల్పించి పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి సాయి శ్రీ చరణ్, సూపర్వైజర్ చిరంజీవి, ఎఎన్ ఎమ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి భూ హక్కు పత్రాల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 2)

మండలంలో రీ సర్వ పూర్తయిన గ్రామలైన గోనసపూడి, చింతగుంపల, కడవకుదురు గ్రామాల్లో సరికొత్త భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని మండల తహాశీల్దార్ జె ప్రభాకరరావు అన్నారు. జనవరి 3 నుండి 7 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల వద్ద జరిగే గ్రామ సభలో అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ భూ హక్కుల పారదర్శకతలో భాగంగా జరుగుతున్న కార్యక్రమంలో రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేయ్యలని కోరారు. సదరు భూ హక్కు పత్రాలలో ఏమైనా మార్పులు చేర్పులు వున్నచో సదరు సమస్యను ప్రతి సోమవారం తహాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించు రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో తగు రికార్ధులను, ఆధారాలను జతపరచి అర్జీలు ఇచ్చి సదరు సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కోరారు.

## వాహనాలు తనిఖీ చేసిన సిఐ రాజేష్‌కుమార్

**డ్రైవింగ్ లైసన్స్, ఆర్.సి పరిశీలన**
**అనుమానితుల పై ప్రత్యేక దృష్టి**
**త్రిబుల్ రైడింగ్, పత్రాలు సరిగా లేకపోతే జరిమానా**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 2)

పొదిలి పట్టణంలో సిఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దబస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేశారు. ప్రధానంగా డ్రైవింగ్ లైసన్స్, ఆర్‌సి వంటి వాటిని పరిశీలించారు. సరైన పత్రాలు లేనివారికి జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరు



నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. వాహన వినియెగదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ఉండాలని హెల్మెట్ ధరించడం వల్ల 70 శాతం ప్రాణాపాయ పరిస్థితి నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. అనుమానితుల వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మరిన్ని వివరాలు సేకరించారు. ప్రభుత్వ నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన మంత్రి స్వామి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 2)

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శుక్రవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో క్యాంపు కార్యాలయంలో రావి సుమతికి రూ.58 వేలు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పంపిణీ చేశారు. రావి శివరామయ్య గుండె ఆపరేషన్ సంబంధించి హాస్పటల్ ఖర్చు నిమిత్తం 58 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమాటి చిన్నప నాయుడు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి





వెంటనే రైతులకు సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన చెప్పారు. ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రీ సర్వే చేపట్టి పారదర్శ కంగా రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే రైతులకు సంబంధించిన భూముల వివరాలు, హద్దులు వెంటనే తెలుసుకోవచ్చునని ఆయన చెప్పారు. రాష్ట్రంలో రైతులు సంబంధించి 22ఏ నిషేధ జాబితాలో ఉన్న 5 రకాల భూములను తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. రాబోయే రోజుల్లో ఇనాం భూములు, అసైన్మెంట్ భూములు నిషేధిత జాబితానుండి తొలగించడానికి ప్రభుత్వంత్వరలో చర్యలు తీసుకోబోతుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మహిళల కోసం స్త్రీ శక్తి పథకం క్రింద ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులో తీసుకొచ్చామన్నారు. అలాగే తల్లికి వందనం కార్యక్రమం క్రింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలు కూడా తల్లికి వందనం క్రింద నగదు జమ చేస్తున్నామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మహిళ లకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. గృహ నిర్మాణాలను పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు వెంటనే చెల్లిస్తామని మంత్రి చెప్పారు. కొత్తగా మంజూరైన గృహాలను ఫిబ్రవరి మాసం నుండి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు పారదర్శకంగా సేవలందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రైతుల ఆస్తుల మీద నమ్మకం కలిగే విధంగా ప్రభుత్వం పాస్ పుస్తకాల మీద రాజముద్ర వేసి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల మీద క్యూఆర్ కోడ్‌తో ముద్రించడం జరిగిందని ఆయన చెప్పారు. భూములకు సంబంధించి భవిష్యత్తులో సమస్యలు రాకుండా నూతన టెక్నాలజీని ఉపయోగించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు హక్కుగా ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. ప్రజల సౌలభ్యం కొరకు ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే చేపట్టి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లాలో రెవిన్యూశాఖకు సంబంధించి 80 నుండి 90 శాతం వరకు సమస్యలు వస్తున్నాయన్నారు. జిల్లాలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన చెప్పారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి పిజిఆర్‌ఎస్‌లో రెవెన్యూ క్లీనిక్‌లను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. రెవిన్యూ క్లీనిక్‌లో వీఆర్వోలు, ఎమ్మార్వోలు, రెవెన్యూ డివిజన్ అధికారులు, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ ఉంటారన్నారు. రికార్డులు కూడా అందుబాటులో ఉంటాయని రెవెన్యూ సమస్యలను త్వరిత గతిన పరిష్కరించడానికి వీలవుతుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం పట్టాదార్ పాస్ పుస్తకాల పై రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. రైతులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకుని తమ భూములకు వివరాలు హద్దులను నేరుగా తెలుసుకోవచ్చని ఆయన చెప్పారు. 22ఏ నిషేధ జాబితాలో ఉన్న 5 రకాల భూములను తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకాలు పొరపాటున పోయినా కూడా డేటా ఉంటుందని రైతులు భయపడనవసరం లేదని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ సందర్భంగా చౌట గోగులపల్లి గ్రామంలో 322 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ వరలక్ష్మి, జిల్లా సాంఘీక సంక్షేమశాఖ అధికారి లక్ష్మణ నాయక్, కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జివి కృష్ణ, తాసిల్దార్ ఉషా, తదితరులు పాల్గొన్నారు.

# రాజముద్రతో 21 లక్షల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు







కార్యాలయంలో 147 మంది లబ్ధిదారులకు రూ.1.40 కోట్లు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆ తరువాత రీ సర్వే పూర్తయిన అర్హులైన లబ్ధిదారులకు రాజముద్రతో ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఆయన అందించారు. ఈ సందఠరేగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., రీ సర్వే పూర్తయిన 17,000 మందికి అద్దంకి నియోజకవర్గ పరిధిలో కొత్త పాస్ పుస్తకాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. తర,తరాల ఆస్తులకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలపై తండ్రి ఫొటో ఉండాలని లేకుంటే రాజముద్ర ఉండాలన్నారు. ఇవేమీ కాకుండా అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ హక్కుదారుల స్థానంలో జగన్ సొంత ఫొటోలు వేసుకున్నాడని విమర్శించారు. జగన్ బొమ్మ పట్టాదారు పుస్తకాలపై ఉండటం రాజ్యాంగ విరుద్ధమని, చట్టం కూడా ఒప్పుకోదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. నియమ, నిబంధనలను ఉల్లంఘించబట్టే జగన్ రెడ్డిని ప్రజలు గద్దె దించారని తెలిపారు. ప్రచార పిచ్చితో సొంత బొమ్మలు వేసుకుని., దేశంలో ఎవరూ చేయని తుగ్లక్ పనులు జగన్ చేశారని చెప్పారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవస్థల్ని కూడా నాశనం చేశారని విమర్శించారు. జగన్ అనాలోచిత చర్యలతో ఇప్పుడు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల ముద్రణకు ఎంతో వ్యయం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ప్రజాధనాన్ని వ ృధా చేశారన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి అధికారం చేపట్టిన తరువాత ఎంత ఖర్చు అయినా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జగన్ చేసిన తప్పుల్ని సరిదిద్దుతున్నామన్నారు. రీ సర్వే పూర్తి అయిన అందరికీ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తామని మంత్రి ప్రకటించారు. రీ సర్వే సమయంలో అప్రమత్తంగా ఉండి, అందరూ ఉన్నప్పుడే రీ సర్వే చేయించుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, ఆ తరువాత ప్రజలందరూ తమకు సమానమేనని స్పష్టం చేశారు.

**సీఎస్ఆర్ నిధులతో 20 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం....**

దాతల (సీఎస్ఆర్ నిధులు) సహాయంతోనే అద్దంకి నియోజక వర్గ పరిధిలో సుమారు 20కిపైగా కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. సీఎం చంద్రబాబు ప్రవేశ పెట్టిన పీ4 కార్యక్రమం ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయని మంత్రి పునరుదాటించారు. అద్దంకి ప్రజలకు బాపట్ల దూరమవుతుందని లోకేష్ పాదయాత్ర సందఠరేగా ఆయన దృష్టికి తీసుకు రావడంతో, కూటమి ఏర్పడిన ఏడాదిన్నరలోనే ప్రకాశం జిల్లాలో అద్దంకిని కలిపారని మంత్రి తెలిపారు. అదే విధంగా 2012 నుంచి అద్దంకి రెవిన్యూ డివిజన్ కోసం పోరాడుతుంటే సీఎం చంద్రబాబు ఇచ్చారని చెప్పారు. తూర్పు తక్కెళ్లపాడులో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. దీనికి తోడు మరో రూ. 20 లక్షలనూ సీసీ రోడ్లకు కేటాయించామన్నారు. అదే విధంగా రూ.37.70 లక్షలతో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. అదే విధంగా తక్కెళ్లపాడు స్మశాన వాటికకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే కేటాయించాలని అద్దంకి ఆర్డీఓను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.

**కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు....**

పార్టీ కష్టకాలంతో పాటు అవసరమైన అన్ని సమయాల్లోనూ వెన్నంటి నిలిచిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను మంత్రి గొట్టిపాటి అభినందించారు. 52 మందికి ఉత్తమ కార్యకర్త అవార్డుతో సత్కరించారు. కష్టపడే కార్యకర్తలే తెలుగుదేశానికి మూల స్తంభాలని ఆయన స్పష్టం చేశారు. కష్టకాలంలో తోడుండే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు. దీనికి ఇటువంటి కార్యక్రమాలే నిదర్శనం అన్నారు. అనంతరం గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలతో పాటు ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# 7న వెలిగొండ ప్రాజెక్ట్‌ను సందర్శించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



**పర్యటనను విజయవంతం చేయాలి**

**బీజేపీ మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి పిలుపు**


(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 2)

మార్కాపురం జిల్లాకు వరప్రదాయినిగా నిలిచిన వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 7న మార్కాపురం జిల్లాకు వస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందఠరేగా ముఖ్యమంత్రి పర్యటనను ప్రజలంతా కలిసికట్టుగా విజయవంతం చేయాలని కోరారు. దశాబ్దాలుగా ప్రజల కలగా నిలిచిన మార్కాపురం జిల్లా ఏర్పాటును సాకారం చేసిన విజనరీ నాయకుడు, అభివ ృద్ధి నిర్మాత చంద్రబాబుకు ఘన స్వాగతం పలకాలని ప్రజలను కోరారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు దాదాపుగా పూర్తయ్యాయని, నిర్వాసితులకు కేటాయించిన ప్రాంతాల్లో ఇంటి పట్టాలు, పునరావాస –పునర్నిర్మాణ ప్యాకేజీ అందజేస్తే ప్రాజెక్టు పూర్తి అయినట్టేనని ఆయన తెలిపారు. ఆ దిశగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు తొలిసారిగా శంకుస్థాపన చేసిన నాయకుడు కూడా చంద్రబాబేనని డాక్టర్ ఏలూరి గుర్తు చేశారు. త్వరలోనే ఆయన చేతుల మీదుగానే ఈ ప్రాజెక్టు జాతికి అంకితం చేయబడుతుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. వెలిగొండ పూర్తయితే మార్కాపురం జిల్లా సస్యశ్యామలంగా మారి, రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇప్పటికే మార్కాపురాన్ని జిల్లాగా రూపొందించిన చంద్రబాబు, వెలిగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి జిల్లాను అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని ఆయన పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలో పెద్దఎత్తున కేంద్ర విద్యాసంస్థలు, పరిశ్రమలు ఏర్పడి, మార్కాపురం జిల్లా ఘనసీయమైన అభివ ృద్ధి సాధిస్తుందన్నారు. ఈ సమగ్ర అభివ ృద్ధికి వెలిగొండ ప్రాజెక్టు కీలకమని, అందుకే ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

# భూమికి సంబంధించిన సేవలన్ని సరళీకృతం

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 2)**

భూమికి సంబంధించిన సేవలన్ని సరళీకృతం అయ్యాయని, భావి తరాల వారు భూ సమస్యలతో ఇబ్బందులు ఉండరాదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాజ ముద్రతో నూతనంగా ప్రచురించిన రీ సర్వే పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో శుక్రవారం జరిగింది. దోనేపూడి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తొలుత రెవెన్యూ అధికారులు ఏర్పాటుచేసిన రెవిన్యూ దస్త్రాల ప్రదర్శనశాలను మంత్రి సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, సి సి ఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట కలిసి పరిశీలించారు. జి ఆశీర్వాదం, నాగ కిషోర్ భూముల వివరాలను ఆన్ లైన్ లో పరిశీలించారు. దోనేపూడి గ్రామంలో రీ సర్వే పూర్తిగా ముగిసినందున జిల్లాస్థాయి కార్యక్రమాన్ని కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో శ్రీకారం చుట్టారు. రైతులంతా సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనను అందిస్తుందని మంత్రి సత్య ప్రసాద్ చెప్పారు. రాష్ట్రంలో 17,500 రెవిన్యూ గ్రామాలు ఏపీలో ఉండగా, క్షేత్రస్థాయిలో భూ వివాదాలు అధికంగా ఉన్నాయన్నారు. భూ సమస్యలు, గొడవలు పరిష్కరించడానికే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భావితరాల ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడకుండా ఉండడానికి, పేద ప్రజలు క్షేమంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. గ్రామాలు బాగుండాలి, అభివృద్ధిలోకి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. విద్యా రంగాన్ని సరిచేస్తూ.. లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించే దిశగా ఐటి మంత్రి లోకేష్ బాబు కృషి చేస్తున్నారని వివరించారు. గ్రామ సభలు, రెవిన్యూ సదస్సులలో ప్రజల నుంచి వచ్చిన రెండు వేల రకాల సమస్యలతో అర్జీలను అధ్యయనం చేసి పరిష్కారానికి శ్రీకారం చుట్టామన్నారు. రీ సర్వేను సమర్థంగా నిర్వహిస్తూ భూమి దస్త్రాలలో అవకతవకలను పూర్తిగా అరికడుతున్నామన్నారు. 22 ఏ లో నుంచి పట్టా భూములను తొలగించి, రైతులకు పూర్తిగా హక్కు పత్రాలు అందిస్తున్నామని వివరించారు. భూమికి సంబంధించిన సేవలన్ని సరళతరం అవుతున్నాయన్నారు. చుక్కల భూమిలో నుంచి పట్టా భూములను తొలగిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో లంచం అడిగినా,... అధికారులు తప్పు చేసినా ప్రజలు ఎవరైనా ఫిర్యాదులు చేయవచ్చని మంత్రి సత్యప్రసాద్ తెలిపారు. తప్పు చేసినట్లు రుజువైతే వారిపై కఠిన చర్యలు ఉంటామని, అవసరమైతే వారిని ఉద్యోగాల నుంచి పూర్తిగా తొలగిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో పారదర్శకతతో పాలన సాగుతుందని వివరించారు. రైతులకు మంచి జరగాలనే ఉద్దేశంతో ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లను వారి భూమికి అనుసంధానిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సమర్ధంగా అమలు చేస్తున్నామన్నారు. 18 నెలల కూటమి పాలనలో 42 కార్యక్రమాలు, సూపర్ సిక్స్ ప్రకటించినప్పటికీ సూపర్ 18 అమలు చేయడంతో గ్రామాల ప్రజలలో సంతోషం వెల్లి విరుస్తుందన్నారు. గ్రామాలలోనూ అన్నా క్యాంటీన్ ప్రారంభించడానికి సీఎం చర్యలు తీసుకుంటున్నారన్నారు. పెట్టుబడిదారులను సమీకరించడం ద్వారా ఉత్పత్తి పరిశ్రమలు వస్తున్నాయని, భావితరాలకు నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. రాష్ట్రంలో 13 లక్షల ఉద్యోగ అవకాశాలు యువతకు వస్తున్నాయని, రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యుత్ బిల్లులో ఒక యూనిట్ కు 13 పైసలు తగ్గించడం ద్వారా ప్రజలకు భారీ మేలు జరిగిందన్నారు. భూమి సమస్యలు, మోసాలను అరికడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అదనాతన వ్యవస్థను ప్రవేశపెట్టడం అభినందనీయమని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష? ప్రసాద్ అన్నారు. భారతదేశంలో ఎక్కడా లేని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రెవెన్యూ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దీంతో భూ సమస్యలన్ని పరిష్కారం అవుతున్నాయన్నారు. అధికారులు ప్రజల కోసం పనిచేయాలి, పారదర్శకంగా సేవలందించాలన్నారు. రైతుల జీవితాల్లో ఆనందం నింపడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. పట్టాదారు పాస్ పుస్తకంలో మీ భూమి వివరాలు స్పష్టంగా ఉన్నాయన్నారు. కూటమి పాలనలో రైతులకు మేలు జరుగుతోందన్నారు. రాజ ముద్రతో రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం సంతోషదాయకమని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చెప్పారు. భూమిపై తరతరాల వారసత్వ హక్కు ప్రజలకు ఉంటుందని, అలాంటి అనుబంధం ఉన్న భూ సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అలాంటి భూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుందన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని, రెవిన్యూశాఖలో క్షేత్రస్థాయి సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న భూ సమస్యలకు ఇప్పుడు పరిష్కారం దొరుకుతుందన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమం దోనెపూడి గ్రామంలో నిర్వహించడం సంతోషదాయకమన్నారు. రెవిన్యూ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికే ప్రభుత్వం కృషి చేస్తుందని సిసిఎల్ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వం అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ లో రెవిన్యూ దస్త్రాల ద్వారా 5 సేవలు గ్రామ సచివాలయాల వద్దనే పొందవచ్చన్నారు. భూమి రిజిస్ట్రేషన్ పూర్తికాగానే ఆన్లైన్ ద్వారానే వన్ బి అడంగల్ లో రానున్న జులై నుంచి వాటంతటఅవే పేర్లు మార్పు జరుగుతాయన్నారు. పారదర్శకంగా రెవెన్యూ సేవలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. ఆ పుస్తకాలలో క్యూఆర్ కోడ్ ఉంటుందని, తద్వారా తమ భూమి వివరాలు, మ్యాపు, సరిహద్దులు చూసుకునే వెసులుబాటు ఉందన్నారు. అత్యంత పారదర్శకంగా ప్రభుత్వ సేవలు పొందచ్చని వివరించారు. ఈ కేవైసీ ద్వారా పాసు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. రీ సర్వేతో భూ సమస్యలన్నీ సంపూర్ణంగా పరిష్కారం అవుతున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రతి మనిషి పుట్టిన నాటి నుంచి మృతి చెందే వరకు వారి భూములను సైతం ధ్రువీకరించే బృహత్తరమైన సేవలను రెవిన్యూ శాఖ అందిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ మంత్రి తొలి కార్యక్రమం కొల్లూరులో జరపడం సంతోషదాయకం అన్నారు. భూముల వివరాలన్నీ వెబ్ ల్యాండ్ ద్వారా అందుబాటులోకి వచ్చాయన్నారు. 22 ఏ నుంచి పట్టా భూములను తొలగించే ప్రక్రియ ప్రణాళికతో చేపట్టామన్నారు. రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు సోమవారం నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. అలాగే పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రజల సమస్యలన్నీ పూర్తిగా పరిష్కరిస్తున్నామన్నారు. రీ సర్వే ప్రక్రియ ఈ సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా పూర్తి చేస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు రీ సర్వే పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం 11 మండలాలు, 29 గ్రామాలలో జరుగుతుందన్నారు. జిల్లాలో 31,760 పట్టాలు ఇవ్వనున్నామని, దోనేపూడి గ్రామంలో 888 పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. తొలిరోజు మూడు రెవెన్యూ డివిజన్ లో 4,075 పట్టాలు ఇస్తున్నామని వివరించారు. మొదటి రెండు విడతలలో 89 గ్రామాలలో రీ సర్వే సాగుతోందన్నారు. మూడో విడతలో 26 గ్రామాలు, నాలుగో విడతలో 30 గ్రామాలు, ఐదో విడతలో ఈనెల మే నుంచి 30 గ్రామాలు, ఆరో విడతలో 28 గ్రామాలలో రీ సర్వేకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తి క్రిస్టియన్ పాలెం తెలుగుయువత ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్

## కోటి రూపాయల నిధులతో చర్చి భవన నిర్మాణానికి ప్రతిపాదనలు


## బి ఎన్ విజయ్ కుమార్





**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 2)**

పట్టణ తెలుగుదేశం పార్టీ మరియు చీమకుర్తి క్రిస్టియన్ పాలెం తెలుగు యువత ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి, చీమకుర్తి పట్టణ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి పనులను చకచకా పూర్తి చేసుకుంటూ వెళుతుందని, చీమకుర్తి పట్టణ పరిధిలో సిసి రోడ్లు, కాలువలు, డ్రైనేజీ, త్రాగునీరు, పరిశుభ్రత కు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. చీమకుర్తి క్రిస్టియన్ పాలెం ప్రధాన సమస్య అయినా స్మశాన వాటికకు రూ.30 లక్షల రూపాయల డిఎంఎఫ్ నిధులు కేటాయించి స్మశాన వాటిక ప్రహరీ గోడ పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని, క్రిస్టియన్ పాలెం వాసులకు కోటి రూపాయల నిధులతో చక్కటి చర్చి భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామని, అదేవిధంగా క్రిస్టియన్ పాలెంనకు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రానికి శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి





ఆచరణ దిశగా అడుగులు వేస్తామని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో క్రిస్టియన్ పాలెం ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి చీమకుర్తి మున్సిపాలిటీని కైవసం చేసుకుని చీమకుర్తి నగర అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు యూనిట్ ఇంచార్జ్ యడ్లపల్లి రాంబ్రహ్మం, కాట్రగడ్డ రమణయ్య, బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు, కందిమల్ల గంగారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)**

నూతన సంవత్సరం సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజుని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రహదారి నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా

## హెల్మెట్ గురించి అవగాహన కల్పించిన ఎస్ఐ శివ కృష్ణారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 2)**

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, కంభం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో అమరావతి – అనంతపురం జాతీయ రహదారిపై ఎస్ఐ శివ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వాహనదారులకు ఎస్ఐ వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై కేసులు నమోదు చేసి, అపరాధ రుసుము విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఎస్ఐ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని, హెల్మెట్ ధరించడం భారం కాదు, అది మీ రక్షణ కవచం అని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు సెంట్రల్ జైలు లో పిన్నెల్లి సోదరులను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 2)**

యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృషారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిని శుక్రవారం పరామర్శించారు. అనంతరం జైలు వెలుపల మీడియాతో మాట్లాడారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా జైలులో నిర్బంధించారని మండిపడ్డారు. దాడులు చేసేది వీళ్లే, మళ్లీ తమ పైనే దాడులు చేస్తున్నారంటూ కేసులు పెట్టేదీ వీళ్లే అని చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంతో దారుణంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. అనంతరం నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడిగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

## పదవి ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయండి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 2)**

ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పదవి ప్రమాణ స్వీకారం శనివారం ఒంగోలులోని సౌత్ బైపాస్ సంఘమిత్ర హాస్పిటల్ దగ్గర ఎస్ జీ వి ఎస్ కన్వెన్షన్ హాల్లో జరుగుతుందని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండేపోగు రాబర్ట్ (రోబో) తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున టిడిపి, కూటమి శ్రేణులు, నాయకులు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## 37వ జాతీయ భద్రత మాసోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 2)

37వ జాతీయ భద్రత మాస ఉత్సవాలు 30 రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. ఈ నెల 2వ తేదీ శుక్రవారం జార్జి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు, (శిక్షణతో భద్రత సాంకేతిక ద్వారా పరివర్తన) అను నినాదంతో విద్యార్థి విద్యార్థినులకు రోడ్డు భద్రత గురించి ప్రమాదాల వాటి నివారణ అనే అంశం పై కాలేజీ విద్యార్థులకు మార్కాపురం జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి చందన ఆదేశాల మేరకు విద్యార్థులకు తప్పనిసరిగా ప్రమాదాల పై అవగాహన కల్పించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ముఖ్యంగా మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయరాదన్నారు. మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, రహదారి పైన వెళ్తున్నప్పుడు అధిక స్పీడ్ వెళ్లకుండా డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా మన కుటుంబాన్ని, మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని విద్యార్థులకు ట్రిపుల్ డ్రైవింగ్ చేయకూడదని, రోడ్డు దాటేటప్పుడు ఇరుపక్కల చూసుకొని రోడ్డు దాటాలి అని చెప్పారు.

## కబాడీ పాలెం జంక్షన్‌లో అభివృద్ధి శిలాఫలకం ధ్వంసం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)

నగరంలోని కబాడీ పాలెం జంక్షన్‌లో అభివృద్ధి శిలాఫలకం ధ్వంసమైంది. గురువారం రాత్రి 12 గంటల వరకు శిలాఫలకం యధావిధిగా ఉంది. తెల్లవారుజాము ధ్వంసమై ఉండటాన్ని గమనించిన టీడీపీ డివిజన్ అధ్యక్షుడు అల్లాడి రమేష్ బాబు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ధ్వంసమైన శిలా పలకాన్ని పరిశీలించి పార్టీ నాయకులు, పోలీసులకు సమాచారం అందించారు. టీడీపి నగర అధ్యక్షుడు బండారు మదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పప్పు శీను, 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, యాలటూరి రవి, అక్కడకు చేరుకొని శిలా పలకం ధ్వంసమైన తీరును పరిశీలించారు. ఒంగోలు టూటౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు కూడా సంఘటన స్థలానికి చేరుకొని ధ్వంసమైన తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానికంగా ఉన్న వారితో మాట్లాడారు. శిలా పలకం సమీపంలో సీసీ కెమెరా ఉండటాన్ని ఉండటంతో ఇది ప్రమాదవశాతు జరిగిందా, లేకుంటే ఏమైనా విద్రోహ చర్య వల్ల జరిగిందా అనే విషయమై విచారించి చర్యలు తీసుకుంటామని టీడీపి నాయకులకు సీఐ తెలిపారు.

## విద్యా పథకాల అమలులో అప్రమత్తంగా ఉండాలి

### ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 2)

మార్కాపురం జిల్లా కేంద్రంగా ఆవిర్భవించిన నేపథ్యంలో విద్యా పథకాల అమలులో సీఆర్పీలు అప్రమత్తంగా ఉండాలని ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సిఆర్పిలనుద్దేశించి మాట్లాడుతూ పాఠశాలల సమగ్ర స్వరూపాన్ని అవగతం చేసుకుంటూ, డేటా (విషయ) సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరించాలని, విద్యా పథకాల అమలుకు కృషి చేయాలన్నారు. దీర్ఘకాలికంగా హాజరుకాని విద్యార్థులపై దృష్టి సారించాలని, రోజు వారీ పరిశీలన అంశాలను పాఠశాల సందర్శన పుస్తకంలో, దైనందినిలో నమోదు చేయాలని సూచించారు. పథకాల అమలులో రాష్ట్రంలో మార్కాపురం జిల్లాను ముందువరుసలో నిలిపేందుకు నిర్విరామంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిఆర్పిలు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ పన్నులు నూరుశాతం వసూలు చేయాలి

### కమీషనర్ పర్వతనేని శ్రీధర్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 2)

పురపాలకసంఘం పరిధిలో ఇంటి పన్ను, ఖాళీ స్థలం, నీటి కుళాయిల పన్నులు నూరుశాతం వసూలు చేయాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. శుక్రవారం పురపాకసంఘం కార్యాలయంలో రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి శ్రీధర్ మాట్లాడుతూ సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. సూచించిన గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఆస్థి, నీటి కుళాయి పన్నులు, యూజర్ చార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలన్నారు. అధిక మొత్తంలో ఉన్న ఇంటి పన్నులు బకాయి ఉన్నవారిని గుర్తించి పన్నులు వసూలు చేయాలన్నారు. నూతనంగా నిర్మించిన గృహాలను గుర్తించి వెంటనే పన్నులు వేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందికి తెలిపారు. హెచ్చు మొత్తంలో నీటి పన్ను బకాయులు చెల్లించని గృహాలను గుర్తించి కనెక్షన్ తొలగించాలన్నారు. మునిసిపల్ అనుమతి లేకుండా అక్రమంగా తీసుకున్న కుళాయిలను గుర్తించి వారికి వెంటనే నోటీసులు ఇచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయాల వారీగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిమాండ్, వసూలు వివరాలు గురించి తెలుసుకున్నారు. సచివాలయాలకు కేటాయించిన సర్వేలను, సర్వీసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలో అనధికార కట్టడాలను గుర్తించి బిపిఎస్ స్కీమ్ ద్వారా, అనధికార లే అవుట్లలో ప్లాట్లు కొన్న వారు ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. ఈ సమావేశంలో మేనేజర్ ఐ ప్రసాద్, టిపిఎస్ సువర్ణ కుమార్, ఆర్ఐ ప్రదీప్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజముద్రున్న పాసుపుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తుంది

### మంత్రి స్వామి , కలెక్టర్ రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 2)

మండలంలోని వెల్లటూరు గ్రామంలో శుక్రవారం పట్టాదారు పాసు పుస్తకాలు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ రాజాబాబు పంపిణీ చేశారు. మంత్రి స్వామి మాట్లాడుతూ రైతులకు రాజు ముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందని ఆయన అన్నారు. పట్టాదారు పాసు పుస్తకంలో ఉన్న క్యూఆర్ కోడ్లు స్కాన్ చేసినట్లయితే వివరాలు, రైతు ఫోటో తెలుపుతుందని తెలిపారు. గత ప్రభుత్వం తమ ఫోటోలతో పాస్ పుస్తకాలు, పొలాల్లో సర్వే రాళ్లు వేశారని తెలిపారు. ఎవరికి భూమి ఉందో వారికి హక్కు కలిగే విధానం కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఇనామి, చుక్కల భూములు సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. సంక్షేమ పథకాలు కుల,మతాలకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రభుత్వం రాజముద్ర వేసి పాసుపుస్తకం పంపిణీ చేస్తుందని అది వారి హక్కుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ హిమవంశి, తాసిల్దార్ పుల్లారావు, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత, ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల టిడిపి నాయకులు మన్యం రమణయ్య, మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, మండవ మురళీమోహన్, మన్నెం మల్లికార్జునరావు, రమణారెడ్డి, రాఘవరెడ్డి, పిల్లి వెంకట్ నారాయణరెడ్డి, పసల రమణయ్య, జనసేన సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు







# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### 3 నెలల్లో ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇస్తుంది

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 2)

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించారు. ప్రజా దర్బార్ కు 48 అర్జీలు రాగా వాటిలో కొన్ని పెన్షన్ల కోసం విన్నవించారు. అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా ఆలకించిన ఆయన వారి సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రెవెన్యూ, పింఛన్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వచ్చినట్లు తెలిపిన ఆయన వచ్చిన అర్జీలను వెంటనే ఆన్లైన్ చేసి వాటిని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుందని, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వనందని దరఖాస్తు చేసుకున్న ఇళ్ల స్థలాలు త్వరలో ఇవ్వటం జరుగుతుందని అందుకు సంబంధించిన కార్యాచరణ సిద్ధమవుతుందన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వం నూతన పెన్షన్లు ఇస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితులకు మాజీ ఎమ్మెల్యే బుర్రా పరామర్శ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 2)

మండలంలోని కరేడు పంచాయతీ నందు అలగాయపాలెం యస్.సి కాలనీ వాసులు నవంబరు నెలలో ఆటో రోడ్డు ప్రమాదానికి గురై 12 మంది ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ ఇంటికి వచ్చారు. వారిని కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. మరికొంత మంది చికిత్స అనంతరం వారు ఇల్లకు చేరిన తరువాత వచ్చి అందరినీ పలకరించి ఆర్థిక సహాయం చేస్తానని తెలిపారు. ఇటీవల కాలంలో వారి నివాసాలకు వచ్చిన విషయం తెలుసుకుని, ఈ రోజు వారి నివాసాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులును తెలుసుకొని, ఆర్థిక సహాయం చేసి, మాట నిలబెట్టుకొన్న బుర్రా మధుసూదన్ యాదవ్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర, నియోజకవర్గ, మండల నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు కోటు కోటి లింగం వెలిచెర్ల ధనకోటి గణేశం గంగిరెడ్డి చీమల రాజా అమ్మనబ్రోలు బ్రహ్మయ్య బిల్లా రమణయ్య పీతల రామకృష్ణ కరేటి కోటేశ్వరరావు తల్లపనేని గోపి అప్పనబోయిన రాజేష్ సయ్యద్ ఫజల్ మద్దసాని నవీన్ పాలవల్లి అమర్నాథ్ రెడ్డి సయ్యద్ దస్తగిరి సాహెబ్ రాయపాటి శివ చేజర్ల వెంకటరామిరెడ్డి మానం సుబ్బారావు తేడ్డు వెంకట్వేశ్వరరెడ్డి శ్రీ నివాసరెడ్డి రావినూతల రత్నం దాసరి రాము గంగవరపు దేవిడ్ వినగలూరి చంటీ మేకనబోయిన చెంచయ్య సవరం వెంకట్రావు స్తానికులు ఆశ్వీరాధం శ్రీకాంత్ అంజయ్య తిరుపతి(విటిఆర్) చిన్న తిరుపతి రాయుడు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాల్యవంతునిపాడు గ్రామాలలో భూమి పూజ





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 2)

మండలంలోని జమ్మనపల్లి, పెద్ద నాగులవరం, రాయవరం, మాల్యవంతునిపాడు గ్రామాలలో భూమి పూజ చేసి రీసర్వే ను తహసీల్దార్ కె చిరంజీవి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సంబంధిత రైతులు అందరికీ ముందుగానే నోటీసులు ఇచ్చి అందరీ సమక్షంలో భూములు కొలతలు వేయడం జరుగుతుందని, కావున ఆయా రైతులు సదరు భూములుకు సంబంధించిన పత్రములుతో హాజరు కావలసినదిగా తెలియజేసారు. కార్యక్రమంలో మండల సర్వేర్ సంజీవయ్య మరియు గ్రామ సర్వేర్లు పాల్గొన్నారు.

# రైతులకు సరికొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు

**660 మంది రైతులకు పాసు పుస్తకాల పంపిణీ**
**రైతులను ఇబ్బంది పెట్టకుండా పనిచేయాలని అధికారులకు ఆదేశం**
**జగన్ రీ సర్వే తప్పులను సరిచేస్తున్నాం**
**చాగొల్లు సభలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 2)**

గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనుభవం లేని నిర్ణయాలు తీసుకున్నందువల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు అనేక భూ సమస్యలు ఎదుర్కొంటున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ తప్పులన్నీ ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సరికొత్తగా ముద్రించిన పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం, ఉలవపాడు మండలం చాగొల్లులో శుక్రవారం జరిగింది. స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే పాల్గొని 660 మంది రైతుల చేతికి పాసు పుస్తకాలు అందించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న పాసుపుస్తకాలలో ఇంకా అనేక తప్పులు కనిపిస్తున్నాయని, రెవిన్యూ అధికారులు ప్రతిరోజు కొంతమంది రైతులను పిలిపించుకుని వారి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆఫీసుకు వచ్చాం, సాయంత్రానికి వెళ్ళాం అన్నట్టు సిబ్బంది వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇప్పుడున్న సమస్యలన్నీ జగన్ హయాంలో చేసిన రీసర్వే వల్లే వచ్చాయని ఎమ్మెల్యే విమర్శించారు. అనుభవం లేని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఇలాంటి పొరపాట్లే జరుగుతాయని, చివరకు ప్రజల ఆస్తులకు సంబంధించిన పాస్ పుస్తకాలపై జగన్మోహన్‌రెడ్డి వికృత చేష్టలతో తన ఫోటో వేసుకున్నాడని అన్నారు. రైతుల సమస్యలపై ప్రధానంగా స్థానిక వీఆర్వోలు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. గ్రామస్థాయిలోనే సమస్యను పరిష్కరించేలా బాధ్యత తీసుకోవాలన్నారు. రైతులు కూడా అందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గుట్టలుగా పేరుకుపోయిన రెవెన్యూ అర్జీలను ఒక్కొక్కటిగా పరిష్కరించి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఇక రైతులు, వారి కుటుంబాల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. 2014లో పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన సంగతిని గుర్తు చేశారు. అలాగే గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతు కుటుంబానికి 20వేల చొప్పున సాయం అందిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో చెరువులు, పంట కాలువల రిపేర్లకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై ప్రజలు అర్జీల రూపంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు దృష్టికి తీసుకురాగా, అవన్నీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో బి సురేష్ డిప్యూటీ తహసిల్దార్ సి.హెచ్ పద్మావతి, మండల అగ్రికల్చర్ అధికారి విజయకుమార్ మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, తమ్మినేని శ్రీనివాసులు, వర్ధినేని శ్రీనివాసులు, రావిపాటి మహేష్, వల్లూరి వెంకట రమణయ్య, కడియాల సుబ్బారావు, కారసాల శ్రీనివాసులు,తమ్మినేని నరసింహ నాయుడు,కంచర్ల వెంకటేశ్వర్లు, మండాడి రాములు గుంజి వెంకయ్య, గంజి సుబ్బారావు పోలుబోయిన శ్రీనివాసులు, అమ్మనబ్రోలు రమేష్, మాధవ ఓగుబోయిన యానాది వెంకటరామరాజు, ఎందేటి శ్రీను, వాయల శ్రీనివాసులు, వెంకట చలపతి, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ 167బి పై వాహనాల తనిఖీ





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 2)**

ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రోడ్ సేఫ్టీ లో భాగంగా కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓగూరు గ్రామం వద్ద ఎన్‌హెచ్ 167బి పై వాహనాల తనిఖీ చేపట్టడమైనది. ఈ తనిఖీ నందు ద్విచక్ర వాహనదారులపై (హెల్మెట్ లేని) వారిపై రూ.12,420 రూపాయలు జరిమానాలు విధించారు. వారందరికీ హెల్మెట్లు తప్పనిసరిగా వాడమని, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ అందుబాటులో ఉంచుకోవాలని కౌన్సిలింగ్ చేయడమైనది. ఈ కౌన్సిలింగ్ నందు కందుకూరు సిఐ షేక్ అన్వర్ భాష, కందుకూరు రూరల్ ఎస్ఐ రాము, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## బేస్తవారిపేటలో వ్యక్తి హత్య






**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, జనవరి 2)**

పట్టణంలోని బిసి కాలనీలో నివాసం ఉంటున్న జయంపు కృష్ణయ్య శుక్రవారం హత్యకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు సంఘటనా స్థలాన్ని స్థానిక పోలీసులతో కలిసి పరిశీలించారు. మృతుడు జయంపు కృష్ణయ్య చిన్న రంగయ్య అనే వ్యక్తితో కలిసి బీసీ కాలనీలో గత కొద్ది కాలంగా నివాసం ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. హత్య అనంతరం చిన్న రంగయ్య ఆచూకీ తెలియరాలేదన్నారు. ఈ హత్య కేసుపై పూర్తి విచారణ జరిపి వివరాలు వెల్లడిస్తామన్నారు.

## పేద కుటుంబాలకు అండగా సిఎం సహాయనిధి





**(షణ్ముఖ వెలుగు, కొండపి, జనవరి 2)**

పేద కుటుంబాలకు అండగా సిఎం సహాయనిధి నిలుస్తుందని రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 80 మంది లబ్ధిదారులకు రూ.92 లక్షల 42 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 1360 మంది లబ్దిదారులకు రూ.10 కోట్ల 92 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. పెద్దఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు మంజూరు చేస్తూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ రోజు రైతులకు కొత్త పట్టాదారుపాస్ పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పొలం ఎక్కడ ఉందో జియో టాగ్ చేసి చూపించే విధంగా చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేదల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## అంతర్ జిల్లా మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్
## 16 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**మీడియా సమావేశంలో డిఎస్పీ హనుమంతరావు**



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 2)**

అంతర్ జిల్లా మోటార్ సైకిల్ దొంగను వినుకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు శుక్రవారం వినుకొండ టౌన్ పోలీస్ స్టేషన్లో నరసరావుపేట డిఎస్పి హనుమంతరావు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామానికి చెందిన వడితే సత్తార్ నాయక్ మోటార్ సైకిళ్ల దొంగను స్థానిక వెల్లటూరు రోడ్ లోని మిద్దె భాయ్ వద్ద వినుకొండ పట్టణ సిఐ బి ప్రభాకర్, ఏ బాలకృష్ణ వాహనాల తనిఖీలు చేస్తుండగా దొంగని గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వెల్లటూరు నుండి వినకొండ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న సత్తార్ నాయకును బండి ఆపి తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్ వివరాలు లేకపోవడంతో దింగిలించిన మోటార్ సైకిల్ గా గుర్తించడం జరిగింది. దీనిపై సత్తార్ నాయక్‌ను పోలీసులు విచారించగా తాను 9వ తరగతి చదువుతున్నారని, చదువు మానివేసి పరదాలు కొట్టుకునే పనికి వెళ్లేవాడినని, 10 ఏళ్ల తర్వాత శాంతి బాయ్ అనే ఆమెతో ప్రేమ వివాహం జరిగిందని, ఇద్దరు సంతానం కలరని, గత 5 ఏళ్లుగా పరదాల వ్యాపారం మానేసి ఆటో నడుపుతూ జీవించేవాడని వివరించారు. దుర్వ్యసనాలకు బానిసైన సత్తార్ నాయక్ విలాసాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించేందుకు మోటార్ సైకిళ్లు దొంగతనం చేసేవాడని తెలిపారు. ఇలా వినుకొండ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నాగార్జునసాగర్, మార్కాపురం, మంగళగిరి, ఏరియాల్లో దొంగతనం చేసిన బైకులను తర్వాత అమ్ముకునేందుకు వెల్లటూరు గ్రామ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద దాచినట్లు, తాను వేసుకు వచ్చిన బైక్ కూడా అలా దొంగతనం చేసినదేనని చెప్పడంతో అరెస్టు చేసి, 8 లక్షలు విలువ గల 16 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ హనుమంతరావు తెలిపారు. వీటిలో 6 బైకులకు వివరాలు లేవని, 10 బైకులకు సంబంధించిన పూర్తి వివరాలను వారు వెల్లడించారు.



## జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 2)**

జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ పి రాజా బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మార్కాపురం కలెక్టరేట్‌లో జాతీయ రహదారి భద్రత మాసం క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఈనెల 1 నుండి 31వ తేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసో త్సవాన్నినిర్వ హించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, జిల్లా రవాణాశాఖ అధికారి సుశీల, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్లకు శుభాకాంక్షలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)**

నూతన సంవత్సర సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావుని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నాణ్యమైన విద్యుత్తును అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## వినుకొండలో రెండు సబ్ స్టేషన్ ఏర్పాటుకు సిద్ధం

లో వోల్టేజీ అధికమించేందుకు 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల పై భారం మోపిన జగన్

ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 2)

రాష్ట్రంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని 1వ వార్డు ధర్మపురి కాలనీ, కళ్యాణపురి కాలనీ, సిద్ధార్థ నగర్ లో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు సుమారు రూ.16 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కె.వి ట్రాన్స్‌ఫార్మర్లను చీఫ్ విప్ జీవి ఆంజనేయులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచకుండా, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దుచేసి రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు లేకుండా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో విద్యుత్తు రంగాన్ని సర్వ నాశనం చేశారని విమర్శించారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపి దుర్మార్గమైన పాలన సాగించారన్నారు. నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు 18 నెలల పాలనలో నియోజకవర్గానికి రూ.11.86 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. టిట్కో గృహాల వద్ద రూ.2.85 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందని, పట్టణంలో లో వోల్టేజ్ సమస్య





పరిష్కారానికి ఎన్ఎస్పి స్థలంలో మరో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ.1.20 కోట్లతో 2వేల విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేశారని, 1683 వ్యవసాయ కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. మూగ చింతలపాలెంలో రూ.70 లక్షలతో సబ్ స్టేషన్, రూ.10 లక్షలతో పవర్ బ్రేకర్, ములకలూరులో రూ.68 లక్షలతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్, నియోజకవర్గంలో ఆర్డి ఎక్స్ప్రెస్ పవర్ లైనుకు రూ.5.26 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో కరెంటు సమస్యలు ఎక్కడ ఉన్నా అవసరమైన చోట సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విద్యుత్ సంస్కరణలు తెచ్చిందని చీఫ్ విప్ జీవి వివరించారు. "సూర్య ఘర్" సోలార్ ప్యానల్ ప్రతి ఇంటిపై ఏర్పాటు చేసుకొని విద్యుత్‌ని ఆదా చేసుకోవాలని కోరారు. సోలార్ విద్యుత్కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచి రాయితీలు కల్పించిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివ ృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుంటే ఓర్వలేని వైసిపి రప్ప రప్ప అంటూ బ్యానర్లు వేస్తూ కవింపు చర్యలకు పాల్పడి విధ్వంశాలు స ృష్టించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఉక్కు పోదాంతో అణచివేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నయంత్రణ లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్

## హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల జరిగే అనర్థాల పట్ల వాహనదారులకు వివరిస్తున్న పోలీసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)


శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు మరియు ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి, వారికి ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, ముఖ్యంగా తలకు తీవ్ర గాయాలు, ప్రాణ నష్టం ఎలా జరుగుతుందో ఉదాహరణలతో వివరించారు. హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరి జీవితాన్ని కాపాడే అత్యంత ముఖ్యమైన రక్షణ సాధనమని పోలీసులు స్పష్టంగా తెలియజేశారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించడమే కాకుండా, మోటార్ వాహనాల చట్టం ప్రకారం నిబంధనలు పాటించని వాహనదారులపై ఎం.వి చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు. పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా, పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ కొనసాగిస్తున్నారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, గంజాయి వంటి మాదకద్రవ్యాలు, ఇతర అనుమానిత వస్తువులు రవాణా జరగకుండా నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.







# ఒంగోలును కమ్ముకున్న పొగ మంచు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)

ఒంగోలు నగరంలో తెలతెలవారింది కానీ ..నగరం మాత్రం అద ృశ్యమైన రీతిలో కనిపించడం విశేషం. వాకర్స్, వాహనదారులు ఇలాంటి అనుభూతిని, ఒంగోలులో చూశారు. గత వారం రోజులుగా ఒంగోలు నగరంపై దట్టంగా పొగ మంచు కురుస్తున్న విషయం తెలిసిందే. అయితే శుక్రవారం మాత్రం అందుకు భిన్నంగా నగరంలోని భవనాలు సైతం కనిపించని స్థితిలో ఒంగోలు నగరం పై దట్టంగా పొగ మంచు కురవగా, నగరవాసులు కొంత ఇబ్బంది పడిన, ప్రకృతిని ఆస్వాదించారు.







# రైతులకు నూతన పాసుబుక్‌లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 2)

మండలంలోని నిమ్మవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భూ రీసర్వే చేసి పాత పాసుబుక్‌లను తీసుకొని కొత్త పాసుబుక్ లలో పేర్లు తప్పులుంటే సవరించి రైతులకు నూతన పాసుబుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, వ్యవసాయశాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి అవులూరి యలమంద, జిల్లా కార్యదర్శి వై వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల టీడీపీ అధ్యక్షుడు దోర్నాల అంజిరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు పి నరేష్, జిల్లా మాజీ రైతు కార్యదర్శి జి సోమయ్య, నాయకులు కొమ్మినేని రమణయ్య, నర్సారెడ్డి, బాలకోటయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు సర్వజన ఆసుపత్రి 16వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమవావేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 2)

ఒంగోలు సర్వజన ఆసుపత్రి 16వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమవావేశం హెచ్‌డీఎస్ చైర్మన్ జిల్లా కలెక్టర్ రాజా బాబు అధ్యక్షతన జనవరి 3న జరుగుతుందని, ఈ సమావేశానికి కో చైర్మన్ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, హెడీఎస్ సభ్యులు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, సభ్యులు డాక్టర్ జి రఘునందన్, డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ హాజరవుతారని, జిజిహెచ్ సూపరెంటెండెంట్, హెచ్‌డీఎస్ కన్వీనర్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలలోని ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో ఈ సమావేశం జరుగుతుందన్నారు. ప్రజల సౌకర్యార్థం ఈ సమావేశం అజెండా పొందుపరిచామని, ఈ మేరకు హెచ్‌డీఎస్ సమావేశంకు సభ్యులు, అధికారులు, హాజరు అవుతారని తెలిపారు.

# ప్రజలు సంతృప్తి చెందే విధంగా అర్జీలను పరిష్కరించాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 2)

రాష్ట్రంలో ప్రజలు సంతృప్తి చెందే విధంగా అర్జీలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, రైల్వే ప్రాజెక్టుల భూసేకరణ తదితర అంశాల పై కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో ప్రభుత్వ సేవల పట్ల ప్రజలు సంతృప్తి పెంచే విధంగా అధికారులు పని చేయాలని చెప్పారు. పిజిఆర్ఎస్‌లో ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కార వివరాలను ఆన్ లైన్‌లో పొందుపరచాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టుల భూ సేకరణ వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మార్కాపురం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, విద్యుత్‌శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com